www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -96 శనివారం 5 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# తెలంగాణకు మోదీ ఏం చేశారు?





## సామాజిక సమరభేరిలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే

**ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ**

**ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు**

**మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా**

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి**

**దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ**

హైదరాబాద్**జూలై4 ప్రజావినికిడి:**
ప్రధాని నరేంద్రమోడీ చెప్పేవన్నీ అబద్ధాలేనని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఆయన చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతనే ఉండదని తీవ్రంగా విమర్శించారు. ఉగ్రవాదంపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ప్రధాని ఎందుకు రాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. 42 దేశాల్లో పర్యటించిన ఆయనకు స్వదేశంలోని మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించే తీరిక, ధైర్యం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను రోడ్ల పాలు చేసి విదేశీ నాయకులను కౌగిలించుకు ఒటున్న మోడీ, కేంద్ర హౌంమంత్రి అమిత్‌షా ఢిల్లీ వదిలి పారిపోయే రోజు వస్తుందని హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన సామాజిక సమరభేరి సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. **మిగతాది 2లో...**



## హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

**లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే**

హైదరాబాద్,**జూలై4 ప్రజావినికిడి:** నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

## ఆత్మాభిమానం మన ఆయుధం

**బ్రిటిష్ వారిని ఈ ఆయుధంతో గడగడలాడించిన అల్లూరి**

**ఆయన జీవితం భావి తరలకు స్ఫూర్తి కావాలి**

**అల్లూరి జయంతి సభలో రక్షన మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

హైదరాబాద**జూలై4 ప్రజావినికిడి:**చాలా మంది యోధులు చిన్న వయసులోనే స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు వదిలారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి వాళ్ళు ఎంతోమంది తమ ప్రాణాలు వదిలారు.. భారత స్వాభిమానం, తెలుగు రాష్ట్రాల్లోగుర్తుగా నిలిచిపోయారు.. అల్లూరి కేవలం పోరాట యోధుడే కాదు ప్రజలు కోసం అన్ని కోల్పోయిన నాయకుడు గుర్తుకు వస్తాడని అన్నారు**మిగతాది 2లో...**



## కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రెస్‌మీట్ పెడతా

## పార్టీ నాయకులతో కేసీఆర్

**రైతు సమస్యలు, బనకచర్లపై వివరిస్తా**

**ఒకట్రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి బయటకొస్తా..**

**ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించిన యశోద ఆస్పత్రి వర్గాలు**




## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

**ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో తో సత్కారం**




# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

## రెవెన్యూ సమీక్షలో సిఎం చంద్రబాబు

**ప్రతి పేదవాడికి నివాస స్థలం**

**రెండేళ్లలో స్థలం..మూడేళ్లలో ఇల్లు**

**జర్నలిస్టులకు స్థలాలపై మంత్రివర్గ కమిటీ**

**టెక్నాలజీ ద్వారా రెవెన్యూ శాఖలో మార్పులు**

**వివరాలు వెల్లడించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**

అమరావతి**జూలై4 ప్రజావినికిడి:**
వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.
హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ప్రతీ పేదవాడికి నివాస యోగ్యం అయిన ఇళ్లు ఉండాలని నిర్ణయించామని.. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఇంటి స్థలం.. మూడు సంవత్సరాల్లో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూకు సంబంధించి పది అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. **మిగతాది 2లో...**





## ప్రకాశం జిల్లాలో 1290 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్

**శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

- జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం
- గత ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించుకోలేదు
- మంచినీటి సమస్య తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ
- వైకాపా బెదిరింపులకు భయపడేది లేదు
- వారు మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

ఒంగోలు,**జూలై4 ప్రజావినికిడి:**
గత జగన్ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. దీంతో గ్రామాలకు శుద్ధజలాలన్ని అందించే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. **మిగతాది 2లో...**



# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం ఏడాది కాలంగా రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం సమీక్ష చేశారు. సమావేశం అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ.. పది లక్షల రూపాయలు వరకూ భూమి విలువ ఉంటే సక్సెన్ సర్టిఫికెట్ కోసం గ్రామ సచివాలయంలోనే 100 రూపాయలు ఫీజు చెల్లించి పొందవచ్చన్నారు. 10 లక్షలపైన విలువ ఉంటే వెయ్యి రూపాయలు ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. టెక్నాలజీ ద్వారా రెవెన్యూశాఖలో సమూల మార్పులకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రీ సర్వే చేయకుండానే ఫోటోల పిచ్చితో ఇష్టానుసారం చేశారని ఫైర్ అయ్యారు. 200-250 ఎకరాలకు మించకుండా బ్లాక్ సిస్టం పెట్టి చేశారన్నారు. రీసర్వేపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామన్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పాస్ బుక్ క్యూ ఆర్ కోడ్ అనేది భూమి జీపీఎస్ కూడా చూపుతుందని పేర్కొన్నారు. ఆగష్టు 15న పండగ వాతావరణంలో అందరికీ పాస్ పుస్తకాలు అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేటు భూములకు వేర్వేరు రంగులతో మ్యాప్‌లు సిద్ధం చేస్తున్నారని.. అధికారులు ప్రోటోకాల్‌పై ఉండిపోవడంతో అన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నారు. మంత్రులు ఎవరు వెళ్లినా ప్రోటోకాల్ రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో ఆయా డిపార్టమెంట్
అధికారులే చూస్తారన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన



హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. శ్మశానాలకు స్థలాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.జర్నలిస్టు హౌసింగ్‌కు పేదల హౌసింగ్‌కు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని.. మంత్రి వర్గ ఉపసంఘంలో రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ శాఖామంత్రులు ఉంటారని మంత్రి అనగాని తెలిపారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో పది అంశాలు పరిగణలోకి తీసుకొని జీవోఎం అనేక మీటింగ్‌లు తీసుకున్నామని.. అక్టోబర్ 2 నాటికి ఈ అంశంపై కచ్చితమైన నిర్ణయం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాలుగు లక్షల 63 వేల గ్రీవెన్స్‌లు వస్తే దానిలో 3 లక్షల 90 వేలకు పైగా పరిష్కరించామన్నారు. అభ్యంతరం లేని భూములు విషయంలో జీవో 30 ద్వారా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రెవెన్యూ సదస్సులో తీసుకున్న అర్జీలకు చాలా వరకూ పరిష్కరించామని వెల్లడించారు. గత పాలకులు రెవెన్యూ వ్యవస్థను ఒక ఆర్థిక వనరుగా చూశారని విమర్శించారు. మద్యం తరహాలోనే ఇక్కడి నుంచి వారు, వారు అనునాయులు బాగుపడేలా చేసుకున్నారని మండిపడ్డారు.

నెల 9న జరగబోయే కేబినెట్ సమావేశంలో నాలా రద్దు విషయంలో చర్యలు తీసుకుంటామని.. లేని పక్షంలో ఆ తరువాత కేబినెట్‌లో అయినా తెస్తామన్నారు. సర్వే, రిజిస్ట్రేషన్, రెవెన్యూలో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ తీసుకువచ్చి తప్పుడు రిజిష్ట్రేషన్లు జరగకుండా చూస్తామని పేర్కొన్నారు. దీన్ని వచ్చే కేబినెట్‌లో తీసుకువచ్చి అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈరోజు డిపార్టమెంట్‌లో పోస్టుల గురించి మాట్లాడామన్నారు. అన్ని విషయాలపై చర్చించామన్నారు. సర్వేయర్లను రేషనలైజేషన్ చేస్తున్నారని... అయితే రీసర్వే జరిగే చోట సర్వేయర్లను మార్చేది లేదని తేల్చిచెప్పారు. మేము క్యూఆర్ కోడ్‌తో పాస్ పుస్తాకాలే కాదు ఆధార్‌తో కూడా కలుపుతున్నాం. తెలంగాణలో ధరణి పోర్టల్‌కు ఇక్కడ రెవెన్యూ పని తీరుకు చాలా తేడా ఉంది. మేము ఏం చేసినా పారదర్శకంగా చేస్తున్నాం. అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద జీవో నెంబర్ 84 ప్రకారం 50 శాతం ఫీజు కట్టారు. రెండేళ్లుగా రెగ్యూలరైజ్ చేసేందుకు ఎదురు చూస్తున్నారు. ఇలాంటి కేసులు విజయవాడ, గుంటూరు, తిరుపతి, విశాఖలలో 354 ఉన్నాయి. వాటిపై ఈ నెల 9న జరిగే జీవోఎంలో చర్చించి ముందుకు వెళతాం. పరిష్కారం చూపి న్యాయం చేసేస్తాం' అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

# ప్రకాశం జిల్లాలో 1290 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్



(మొదటి పేజీ తరువాయి)

అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులని పూర్తిగా నిర్లక్ష్యంగా గాలికి వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజంలను మాత్రమే నమ్ముకున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ. 1290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. కుత్తుకలు కోస్తాం అనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని అన్నారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజజీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాలో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి మేము వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చామని అన్నారు. ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.4 వేల కోట్లు కావాలి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఆపేస్తున్నామని కేంద్రం మాకు చెప్పింది. నీళ్లు ఇవ్వడం అన్నది రాష్ట్రానికి సంబంధించింది. కేంద్ర మంత్రి పాటిల్‌ను కలిసి అన్ని విషయాలు వివరించా. నీటి ఎద్దడి ప్రాంతాలకు రూ.84 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పాం. ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ మొదటి విడత రూ.1,290 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నాం. స్వాతంత్య్రం వచ్చాక తొలిసారిగా ప్రకాశం జిల్లాలో అతిపెద్ద తాగునీటి పథకమిదే. దాదాపు 10 లక్షలకు పైచిలుకు జనాభాకు తాగునీటిని అందించబోతున్నాం అని వివరించారు.

గత పాలకులు రూ.లక్షల కోట్లు అప్పులు పెడితే వాటన్నింటిని తట్టుకుని ఇవాళ ముందుకెళ్తున్నాం. వారి హయాంలో ఎలాంటి తాగునీటి పథకం చేపట్టలేదు. ఎన్నికల ముందు శిలాఫలకాలు వేసేందుకే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. సకాలంలో నిధులు వస్తే 18 నుంచి 20 నెలల్లో పూర్తి చేస్తాం. నేను ప్రత్యేకించి ఈ పథకాన్ని పర్యవేక్షిస్తా. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం భూములు దోచుకోవాలనుకుంటే అంతే సంగతి. వైకాపా హయాంలో ఎక్కడ ఖాళీ భూములు కనిపించినా వాటిని దోచేశారు. ఆక్రమణకు గురైన ఆలయాల భూములను తిరిగి వెనక్కి తీసుకునే పక్రియ ప్రారంభించాం. వాటికి రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని పవన్ కల్యాణ్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మోదీ ఏం చేశారు?

(మొదటి పేజీ తరువాయి)



ప్రతిపక్ష పార్టీలతో సహా యావత్ దేశం ఒక్కటిగా నిలబడిప్పటికీ ఆపరేషన్ సిందూర్‌ను మధ్యలో ఎందుకు ఆపారని ప్రశ్నించారు. పెహల్గాం ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదాన్ని అంతం చేస్తామంటూ పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించిన సర్కార్ వెనుకడుగు వేసిందన్నారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని మధ్యవర్తిత్వం ద్వారా తానే ఆపానని అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించుకుంటే ప్రధాని ఆ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదని తప్పుపట్టారు. ప్రధాని మోడీకి బీహార్ ఎన్నికల ప్రచారంపై ఉన్న ఆసక్తి దేశాన్ని కాపాడటంలో లేదని విమర్శించారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీది అనీ, ఆమెపై ఎన్ని వత్తిళ్లువచ్చినా లొంగకుండా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం అందించారని గుర్తుచేశారు. దేశభక్తి అంటే ఇందిరాగాంధీ చూపించిన తెగువేనన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, అనంతరం దేశ నిర్మాణం కోసం కాంగ్రెస్, గాంధీ కుటుంబం అనేక త్యాగాలు చేసిందని తెలిపారు.

నాడు, నేడు ఆర్ఎస్ఎస్, బీజేపీలు దేశం కోసం ఏం త్యాగాలు చేశాయని ప్రశ్నించారు. రాజ్యాంగంలో సోషలిజం, సెక్యులరిజం పదాలు లేకుండా చేస్తామనీ బీజేపీ బీరాలు పలుకుతున్నదనీ, వాటి జోలికొస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. మోడీ సర్కార్ విదేశీ విధానం శత్రువులను పెంచే విధంగా ఉందనీ, ఇప్పటికే చైనా, పాకిస్తాన్‌తో శత్రుత్వం ఉందన్నారు. ప్రస్తుతం నేపాల్ కూడా భారతదేశానికి దూరంగా జరుగుతున్నదని చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో హైదరాబాద్‌కు 50కి పైగా ప్రతిష్టాత్మక కేంద్ర సంస్థలను తీసుకొచ్చిందనీ, ఈ నగరానికి బీజేపీ ఏ చేసిందో స్పష్టం చేయాలని అన్నారు. మణిపూర్‌లో ప్రజలకు ధైర్యాన్ని కల్పించేందుకు రాహుల్‌గాంధీ ఆ రాష్ట్రంలో పర్యటించారని గుర్తు చేశారు. మోడీ ఎందుకు ఆ రాష్ట్రంలో కాలుపెట్టలేక పోతున్నారని ప్రశ్నించారు. భారత దేశ ప్రజాస్వా మ్యాన్ని కాపాడేందుకు అందరం ఒక్కటిగా ముందుకు కదులుదామని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలదో యడం అసాధ్యమనీ, బీజేపీ బలపడుతుందే తప్ప కాంగ్రెస్‌కు అవకాశం లేదన్న పరిస్థితులను హస్తం కార్యకర్తలు తారుమారు చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ఆత్మ అని అన్నారు. అర్థబలం ఉండి, స్థిరంగా పాతుకుపోయినట్టు కనిపిం చిన గత బీఆర్ఎస్ సర్కార్‌ను, కేంద్రంలో అప్పటికే అధికారంలో ఉన్న బీజేపీని కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలి పించారనీ, ఈ విజయంలో కార్యకర్త ల కష్టం ఉందని చెప్పారు. రాష్ట్రంలో పేదలు, రైతు లు, యువత, మహి ళలు అన్ని వర్గాల కోసం అనేక సంక్షేమ, ఉద్యోగ, ఉపాధి కార్యక్రమాలు అమలు చేస్తు న్నామని వివరించారు.

కాంగ్రెస్ చెప్పిందే చేస్తుందనీ, దానిలో భాగంగానే గిగ్ వర్కర్ల కోసం చట్టం రూపొందించామని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం బాగా పని చేస్తున్నదని ప్రశంసించారు. రాష్ట్రంలో కులగణన చేయటం ద్వారా దేశంలో అనివార్యంగా కులగణన చేసే పరిస్థితిని కాంగ్రెస్ సృష్టించిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పోరాడుతుంద న్నారు. పార్టీకి మరింత బలాన్నిచ్చి, సామాజిక న్యాయ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. సభకు టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రెస్‌మీట్ పెడతా



హైదరాబాద్, **జూలై4 ప్రజావినికిడి::** ఒకటి, రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవుతానని, రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రెస్‌మీట్ పెడతానని బీఆర్ఎస్ నేతలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం సమస్యలు, ఏపీలో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం జరిగితే రాష్ట్రానికి కలిగే నష్టం సహా అనేక అంశాలను మీడియా ముఖంగా ప్రజలకు వివరిస్తానని చెప్పినట్లు తెలిసింది. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం యశోద ఆస్పత్రిలో చేరిన కేసీఆర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, ఇతర ముఖ్యనేతలు పరామర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రైతులకు యూరియా, ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు వంటి ప్రజా సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపై వారితో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. కాగా, కేసీఆర్ ఆరోగ్య సమాచారం అడుగుతూ ఆయన క్షేమంగా ఉండాలని కోరుకుంటున్న వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎక్స్ వేదికగా కేటీఆర్ పేర్కొన్నారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయిల పర్యవేక్షణ కోసం ఒకటి, రెండు రోజులు ఆస్పత్రిలో ఉండాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. మరోవైపు.. కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు యశోద ఆస్పత్రి వైద్య వర్గాలు తెలిపాయి.

**కేసీఆర్‌ను పరామర్శించిన కవిత**

యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. శుక్రవారం తెల్లవారు జామున ఒకసారి, ఆ తర్వాత మరోసారి ఆమె ఆస్పత్రికి వెళ్లి తండ్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

న్యూఢిల్లీ,**జూలై4 ప్రజావినికిడి::**భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో ' ను శుక్రవారం బహుకరించారు. ఈ దేశం ఓ విదేశీ నేతకు ఈ విశిష్ట గౌరవం ఆపాదించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ కరీబియన్ దేశ పర్యటనలో ఉన్న మోడీ గౌరవార్థం ఇక్కడి ప్రెసిడెంట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు- అయింది. ప్రధాని మోడీ రాజనీతిజ్ఞత, ఆయన కార్యదక్షత, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతల , రెండు దేశాల మధ్య నిర్మాణాత్మక బంధం బలోపేతం వంటి పలు అంశాల నేపథ్యంలో ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ క్రిస్టియనే కార్లా కంగలూ మోడీని ప్రశంసించారు. ప్రధాని మోడీ ఈ చిన్నదేశంలో రెండు రోజుల పర్యటనకు వచ్చారు. ఈ దేశ అత్యున్నత విశిష్ట పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు తాను ట్రినిడాడో టోబాగో ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని ప్రధాని తెలిపారు. తాను ఈ పురస్కారాన్ని 140 కోట్ల మంది భారతీయుల పక్షాన స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే మోడీకి ఘనా దేశ విశిష్ట పురస్కారం అందింది. ఈ విధంగా ప్రధాని మోడీకి ఇప్పటివరకూ మొత్తం మీద 25 అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారాలు దక్కాయి. 180 సంవత్సరాల క్రితం బీహార్ ఇతర ప్రాంతాల నుంచి భారతీయులు ఈ దేశానికి వచ్చి స్థిరపడ్డారని, తరతరాలుగా ఈ దేశంతో మనకు అత్యంత పురాతన వారసత్వ బంధం ఉందని, ఇది మరింత పెనవేసుకుపోతోందని పురస్కార స్వీకరణ సభలో మోడీ తెలిపారు.

# ఆత్మాభిమానం మన ఆయుధం




(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి ఆయుధాలు లేని సమయంలో గిరిజనులను ఏకం చేసి బ్రిటిషర్లపై పోరాడిన వీరుడని అన్నారు. సాంస్కృతిక ఆత్మ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచుతుంది.. అల్లూరి పేరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశం మొత్తం గుర్తింపు ఉంది.. ఆడవుల నుంచి పుట్టిన పోరాటాలు ఇప్పటికీ గుర్తున్నాయి.. దశాబ్దాల పోరాటాలకు ఆయన మార్గదర్శనం చేశారు.. అడవుల్లో ఆయన పోరాటాలు బ్రిటిష్ వారిని వణికించాయి.. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఆయుధాలు ఎత్తాల్సి వచ్చింది అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆనాటి బ్రిటిష్ పాలకులు ఇక, గిరిజనులపై, వారి భూమి పై ఆంక్షలు విధించారని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గౌరవంగా జీవించుదామని అల్లూరి సీతారామరాజు పిలుపు ఇచ్చారు.. అల్లూరి సీతారామరాజు జీవించిన ప్రాంతాలను కేంద్రం అభివృద్ధి చేస్తుందని అన్నారు. జాతి నిర్మాణంలో గిరిజనుల పాత్ర మరువలేనిది.. ఆదివాసీలను సాధారణ జనజీవనంలోకి తీసుకుని రావాల్సిన అవసరం ఉంది.. 50, 000లకు పైగా ఆదివాసీ గ్రూపులను ఏర్పాటు- చేశాం.. మొదటి సారి గిరిజన మహిళను రాష్ట్రపతి చేశాం.. అల్లూరి సీతారామరాజు సంకల్పాన్ని ప్రతి గ్రామం, ఇంటికి తీసుకుని వెళ్దామని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో క్షత్రియ సేవా సమితి భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాజ్‌నాథ్ మాట్లాడారు. గిరిజనుల కోసం అల్లూరి సీతారామరాజు అనేక పోరాటాలు చేశారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారితో ఆయన పోరాడారని గుర్తుచేశారు. భారత్ కోసం అల్లూరి సీతారామరాజు లాంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ ఇచ్చింది. అడవి నుంచి విప్లవం పుట్టించి బ్రిటిష్ వారిని గజగజలాడించిన వ్యక్తి అల్లూరి అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో ఆధునిక ఆయుధాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి ఆయన. బానిసత్వంతో కాదు ఆత్మాభిమానంతో బతకాలనేది ఆయన నుంచి మనం నేర్చుకోవాలి. అడవి బిడ్డల కోసం అల్లూరి వీరోచిత పోరాటం చేశారు. ఆయన పుట్టిన గ్రామాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చి దిద్దుతున్నామని అని రాజ్‌నాథ్ అన్నారు. బాలికల చదువు కోసం పాఠశాల ల అభివృద్ధి జరుగుతుంది.. 108 సూర్య నమస్కారాలు కేవలం దేహం దారుధ్యం కోసం కాదు.. మానసిక అభ్యున్నతికి ఉపయోగపడతాయి.. క్రమంగా అడవులు నక్సల్స్ కు అడ్డంగా మారాయి.. ఇప్పుడు నక్సల్స్ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతున్నాయి.. ఆగస్టు 2026లోపే నక్సల్స్ ను తుడిచి పెట్టేస్తాం.. నక్సల్స్ చేతిలో బంధీగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి వేగంగా జరుగుతోంది.. వేగంగా గ్రోత్ కారిడార్ లుగా అభివృద్ధి చెందుతున్నాయి.. కనీసం నెట్వర్క్ లేకపోయేది.. టీ-వీలు, ల్యాప్ టాప్ లు, మొబైల్ టవల్ లు కూడా లేకుండాపోయాయి.. 8 వేల టవర్లను ప్రారంభించేం దుకు సిద్ధం గా ఉన్నాయని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పహెల్గామ్ లో దాడి తరువాత ఆపరేషన్ సింధూర్ తో ధైర్యం, ధర్మం, ఖర్మను పరిచయం చేశామని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పుకొచ్చారు. రామాయణంలో హనుమంతుడు చేసిన పనే ఇప్పుడు మనం చేశాం.. మనల్ని ఎవరు చంపారో వారిని మాత్రమే చంపాం.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే తగిన సమాధానం చెబుతాం.. న్యాయం అందిరికీ సమానంగా దక్కాలి.. హనుమాన్ స్ఫూర్తిగా 'ఆపరేషన్ సిందూర్' కొనసాగిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్‌తో పాటు- ప్రపంచానికి మనం బలమేంటో చూపించామన్నారు. పాక్ ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశాం తప్ప.. పౌరులను కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు షెకావత్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మార్కెట్ కమిటీ ఉద్యోగి పై దాడిని ఖండించిన

# టిఎన్జీవోస్ కేంద్ర సంఘం



**ప్రజావినికిడి, (నాంపల్లి):** వ్యవసాయ మార్కెట్ కమిటీ మహబూబ్ నగర్ కార్యదర్శి భాస్కర్ పై వైస్ ఛైర్మెన్ విజయ్ కుమార్ చేసిన దాడిని ఖండిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, సంచాలకులు సురేంద్ర మోహన్ ను కలసి టిఎన్జీవోస్ కేంద్ర సంఘం నాయకత్వంతో జరిగిన సంఘటన పైల్ వివరించి వైస్ ఛైర్మెన్ ను వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కలసిన వారిలో టిఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా సెక్రటరీ కురాడి శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్ రాజ్ కుమార్ పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్రి,సహా అధ్యక్షులు వెంకటేశం,సెంట్రల్ యూనియన్ కార్యదర్శి సంతోష్,సెంట్రల్ ఫోరమ్ బాద్యులు అశోక్,శ్రీనివాస్, వెంకట్ రెడ్డి,విజయ్ కిషోర్,రేవంత్, శ్రీకాంత్,రవి కుమార్, హైదరాబాద్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ఖలీద్,మురళి తదితరులు ఉన్నారు.

### అధ్యక్షుల సమ్మేళన సభకు భారీ ఎత్తున బయలుదేరిన కుత్బులాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.. టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా లోని ఫంక్షన్ హాల్ నుండి భారీ ఎత్తున ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం లో నిర్వహిస్తున్న సంవిధాన్ సభకు బయలుదేరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి అలాగే టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ%శీ% నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి బయలుదేరారు.

## ప్రగతి నగర్ లో ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి ఉత్సవాలు..

### పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ...






**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో శుక్రవారం వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాలల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ, వంగవీటి మోహన రంగ మహిళలకు అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి అని ఆయన ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత,మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్,చిట్ల దివాకర్,పుప్పల భాస్కర్,కమిటీ సభ్యులు పృథ్వీ, బోనం నాయుడు, మల్లేశ్వర్ రావు, సుధాకర్,లచ్చిబాబు, చిన్న,పవన్,జైరాం, కిషోర్,బాలాజీ, దొరబాబు, రంగాబాబు,రంజిత్, శివ,నాగరాజు, మరియు కమిటీ సభ్యులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే: మల్లికార్జున్ ఖర్గే

### సామాజిక న్యాయ సమరభేరి సభలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజావినికిడి,(షాద్ నగర్):
హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో మల్లికార్జున్ ఖర్గే పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ,దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా



చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఈ సభలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్,ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు, సీనియర్ నేతలు హాజరయ్యారు.

### భూమి,భుక్తి విముక్తి, కోసం పోరాడి అమరుడైన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు

# దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధిస్తాం..

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని శుక్రవారం షాపూర్ నగర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ,వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో జూలై 4 అతి ముఖ్యమైన రోజు వీర తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిన రోజు.. వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన అగ్గి రవ్వ దొడ్డి కొమరయ్య అమరుడైన రోజు అమరత్వానికి 79 ఏళ్లు నిండుతున్న తెలంగాణ సాయిధ పోరాట స్ఫూర్తి నేటికీ రగులుతానే ఉంది 1946 నుండి 1951 వరకు జరిగిన సాయుధ పోరాటంలో భూమిలేని పేదలకు 30 లక్షల ఎకరాల భూమి పంచి తెలంగాణ పల్లెల నుండి దొరలను నిజాం రజాకార్లను తరిమిన చరిత్ర కమ్యూనిస్టులదనీ సాయుధ పోరాటంలో నిజాం రజాకర్ సైన్యాలకు పటేల్ సైన్యాలకు ఎదురొడ్డి పోరాడి 4,000 మంది నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి దున్నేవాడికే భూమి, ప్రజలను వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడం జరిగిందని అలాంటి త్యాగాల చరిత్రను ఇప్పుడున్న బిజెపి నాయకులు తెలంగాణ



పోరాటం ముస్లిం రాజుకు హిందూ ప్రజలకు మధ్య గొడవగా చిత్రీకరిస్తున్నారని, తెలంగాణ ప్రజల పోరాట వరసత్వాన్ని అపహస్యం చేస్తున్నారని కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో పేదలకు కార్మికులకు ఒరిగిందేమీ లేదని ప్రజలకు మేలు చేయకపోగా పోరాడి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను అమలు చేయకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రజలను కార్మికులను గంపగుత్తాగా బానిసలుగా చేసే కుట్ర చేస్తున్నారని ప్రభుత్వ రంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసి విద్యా వైద్యం ఉద్యోగం ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా విద్యా వైద్యం ఉద్యోగం కనీస వేతనాలపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు పసుల అంజయ్య, రావుల స్వాతి,ఈ దేవదానం,కే.శీను నర్సింలు,దుర్గ నాయక్ సురేష్, లింగం,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా వంగవీటి మోహనరంగా 78వ జయంతి..

**వంగవీటి మోహనరంగా జయంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం.. పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి**

**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ పరిధిలోని గాజులరామారం రంగా సెంటర్‌లో శుక్రవారం శ్రీ వంగవీటి మోహనరంగా 78వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక జీహెచ్ఎంసీ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షత వహించారు.రంగా విగ్రహానికి పూలమాలలువేసి కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంజనేయులు పర్యవేక్షణలో నిర్వహించగా,జనరల్ సెక్రటరీ రవికాంత్ పూర్తి స్థాయిలో మద్దతు అందించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ పాల్గొని రంగా గొప్పతనాన్ని గురించి ప్రసంగించారు. అలాగే కాపు నాయకులు చక్క సురేష్, సత్యనారాయణ,శివ,




భగవాన్ తదితరులు హాజరై రంగా సేవలను కొనియాడారు. మహిళలు, వెనుకబడిన వర్గాల సాధికారతకు రంగా వేసిన బాటను గుర్తు చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి ఉపాధ్యక్షులు రామకృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఆనంద్ సాయి,పులి



కుమార్ అహర్నిశలు శ్రమించారు.అలాగే శ్రీకృష్ణదేవరాయ సంఘం ఖజానాదారులు సోమరాజు,రంగారావు మరియు సభ్యులు నాగబాబు,వీరబాబు, రాంబాబు,సత్య, బాలభాస్కర్,వేను, దుర్గ,అచ్యుత్, సురేష్,సత్యరావు, ప్రసాద్,బాలాజీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ లో దండు కట్టిన కాంగ్రెస్ సైనికులు

### చలో ఎల్బీ స్టేడియం కార్యక్రమానికి కదం తొక్కిన కాంగ్రెస్..

### 600 వాహనాలు.. 3000 మందితో కాంగ్రెస్ సభకు బయలెల్లిన వీర్లపల్లి శంకర్..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించాలంటే గ్రామ సీమ నుండి దేశ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని
షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాక సందర్భంగా టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నుండి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ సైనికులు సభకు తరిలారు. నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలు రెండు మున్సిపాలిటీల నుండి 600 వాహనాలు 3,000 మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య విభాగాలు, అదేవిధంగా ముఖ్య కార్యకర్తలు మల్లికార్జున ఖర్గే సభకు భారీ కాన్వాయ్ తో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నేతృత్వంలో ప్రదర్శనగా బయలుదేరడం విశేషం. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూదేశంలో రాజ్యాంగాన్ని రూపుమాపే విధంగా భారతీయ జనతా పార్టీ కుట్రలు పన్నుతోందని ఇందులో భాగంగానే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగిందని రాజన్న పై జరుగుతున్న కుట్రను ముక్తకంఠంతో నిలదీసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారాధ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చుతారని ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా ప్రజలు బలపరచాలని అన్నారు.బీజేపీ పాలనలో దళిత, గిరిజన మైనార్టీలతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని,వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరిచి దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమాలతో ప్రజలను చైతన్యపరచడం జరిగిందన్నారు.
నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీ సమీకరణతో ముందుకు రావడం పట్ల ఆయా మండలాల అధ్యక్షులను,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులను, వివిధ విభాగాల నాయకులకు కార్యకర్తలకు ఎలెక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ నేత ఆకాష్ నాయక్‌పై అక్రమ అరెస్ట్

**కాంగ్రెస్ మేనిఫెస్టోలోని యూత్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి.**

**ప్రజా పాలనలో విద్యార్థి నాయకులకు అక్రమ అరెస్టులు**

**వ్యతిరేక స్వరాలను అణిచివేత చర్యలు హేయం.**

**నిర్బంధంలో ప్రజాస్వామ్యం..**




**ప్రజావినికిడి,(చౌదరి గూడ):**రాష్ట్రంలో విద్యార్థి అదేవిధంగా యువజన ఉద్యమాలను అణిచివేసేందుకు ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్‌ను ఎటువంటి ఆందోళనకు పిలుపు ఇవ్వకుండానే ప్రివెంటివ్ అరెస్ట్ పేరుతో పోలీసులు అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ చర్య ఇంటెలిజెన్స్ వ్యవస్థ వైఫల్యాన్ని సూచిస్తుందని, విద్యార్థి నాయకులపై ఇటువంటి నిర్బంధ చర్యలు భావ వ్యక్తీకరణ హక్కు, ఆందోళన స్వేచ్ఛ వంటి ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, నిరుద్యోగుల ఆగ్రహానికి భయపడి విద్యార్థి ఉద్యమాలను అణచివేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని యూత్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలోని ఖాళీ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి రూ.4000 అమలు చేయాలని, 'రాజీవ్ యువ వికాస్' స్కీమ్‌ను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ అరెస్టులను తక్షణమే రద్దు చేయాలని, ఆకాష్ నాయక్‌తో సహా బెసరతుగా అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలని ప్రజాస్వామిక శక్తులు డిమాండ్ చేస్తున్నాయి. ఒకవేళ ఈ చర్యలు కొనసాగితే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు తీవ్ర రూపం దాల్చుతాయని ఆకాష్ నాయక్ హెచ్చరించారు. ప్రజాస్వామ్యం నిర్బంధంలో ఉండకూడదని, అది ప్రజల గొంతుకగా స్వేచ్ఛగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# బీసీల ఐక్యత వర్ధిల్లాలి..

**- బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ..**

**- మండల అధ్యక్షురాలు జలజ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల పూర్తి సందర్భంగా విజయోత్సవ సభ**

**- హాజరైన జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్,తదితర బీసీ సేన శ్రేణులు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే లక్ష్యంగా బీసీ సేన పనిచేస్తుందని, రాజకీయ పార్టీలకు తగ్గేదేలే అనే విధంగా గ్రామ గ్రామన బీసీ సేన కమిటీలను ఏర్పాటు చేస్తూ బీసీల ఐక్యతను చాటుతున్నామని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండల పరిధిలోని 35 గ్రామ పంచాయతీల్లో బీసీ సేన కమిటీలను పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మల్లికార్జున కన్వెన్షన్ హాల్లో బీసీ సేన విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. బీసీ సేన తాలూకా అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి సంయుక్త అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ,జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ,బీసీలు అంతా ఐక్యతగా ఉండి రాజకీయంగా అందరూ ఎదగాలనే ఈ బిసి సేన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 4% ఉన్న అగ్రవర్ణాల వారు 50 శాతం ఉన్న బీసీలను పాలిస్తున్నారని, మనమంతా ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయి వరకు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి కాంగ్రెస్ లు బీసీలను నమ్మించి మోసం చేస్తున్నాయన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక శాతం బీసీలు గెలుపొందాలని, అప్పుడే అనుకున్న స్థాయిలో మనం రాణించగలుగుతామని ఆయన బిసి శ్రేణులకు వివరించారు. బీసీ అభివృద్ధి కోసం ఆర్ కృష్ణయ్య 45 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ బీసీ సేన అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.

**ఎదగాలి... నిలవాలి...**

**జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్ యాదవ్**

రాజకీయంగా, ఆర్థికంగా బీసీ లు ఎదగాలి నిలవాలని, గడప లోపల మన కులం..గడప దాటితే బిసి కులమని బీసీ శ్రేణులకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదరం శ్రీనివాస్ యాదవ్ వివరించారు. జిల్లాలోనే షాద్ నగర్ నియోజకవర్గంలో బీసీ సేన దూసుకుపోతుందని, ప్రతి గ్రామంలో బీసీ సేన అభివృద్ధి కోసం మహిళలు గడప దాటి రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. మహిళలను గౌరవించడం ఇంటి నుంచి మొదలుకోవాలని, అప్పుడే ఎవరు మరింత ఉన్నతంగా రాణిస్తారని ఆయన కొనియాడారు.

**జలజక్క ఆదర్శనీయం : బీసీ సేన శ్రేణులు**

బీసీ సేన ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలుగా పనిచేస్తున్న జలజక్క మనందరికీ ఆదర్శనీయమని పలువురు బీసీ శ్రేణులు కొనియాడారు. ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని 35 గ్రామపంచాయతీలో గ్రామ మహిళా బీసీ సేన కమిటీలను ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ఇతర మండలాలకు ఆదర్శంగా నిలిచారని వారు అభినందనలు తెలిపారు. జలజక్కాను ఆదర్శంగా తీసుకొని బీసీ సేన ను జాతీయస్థాయిలో మరింత ఉన్నతికి తీసుకెళ్లడానికి మనమందరము కృషి చేయాలని వారు పేర్కొన్నారు. అనంతరం జలజక్క దంపతులను బీసీ శ్రేణులంతా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ కత్తి చంద్రశేఖర అప్ప,జిల్లా మీడియా అధ్యక్షులు ఏం. గిరిబాబు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు పాలది శ్రీనివాస్,షాద్ నగర్ టౌన్ మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి,టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్,సీనియర్ నాయకులు గడ్డమీది రమేష్,చౌదరిగుడ మండల అధ్యక్షురాలు జయ, కొందుర్గు మండల అధ్యక్షురాలు అనిత,నందిగామ మండల అధ్యక్షురాలు జ్యోతి,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, కోశాధికారి చందులాల్, అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, టౌన్ కార్యదర్శి రవి, కొందుర్గు మండల అధ్యక్షుడు రమేష్, నందిగామ మండల అధ్యక్షులు నరసింహులు, సీనియర్ నాయకురాలు అందే పుష్పమ్మ,వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు,బిసి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మన బొట్టు,మన బోనం
# మన తెలంగాణ సంస్కృతికి నిదర్శనం..

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. రవీందర్ యాదవ్ -జానంపేటలో ఘనంగా గంగమ్మ తల్లి బోనాల ఉత్సవాలు..**

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. రవీందర్ యాదవ్**

**హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,బీఆర్ఎస్ నాయకులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ జానంపేటలో గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. రవీందర్ యాదవ్ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మన తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం మన బోనమని,గ్రామ దేవతలను పూజిస్తే సుఖ సంతోషాలతో పాటు పాడి పంటలు సమృద్ధిగా కలుగుతాయని,విష జ్వరాలు ప్రబలవని మన ప్రాంత ప్రజలు నమ్ముతుంటారని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ మన హిందూ ధర్మాన్ని కాపాడాలని, బోనాల ఉత్సవాలలో పోతురాజుల నృత్యాలు ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,బీఆర్ఎస్ నాయకులు వెంకట్రాం రెడ్డి,పిల్లి శేఖర్,జూపల్లి శంకర్,చెట్ల నరసింహా,చీపిరి రవి యాదవ్,భిక్షపతి, నందిగామ శ్రీనివాస్, చిన్న యాదగిరి, రాఘవేందర్ గౌడ్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు),గుండు అశోక్, నవీన్ పులిజాల,చెర్క శివ,ఏ బాబా ఘోరీ, మంగ శ్రీశైలం,పాండు, సుశాంత్,పిట్టల మల్లేష్,వెంకటేష్ గుప్తా,సందీప్ సింగ్, నవీన్ దుమ్మని, సాయి,నవీన్, మహబూబ్,శ్రీకాంత్, రాజశేఖర్,నార్ల శ్రీనివాస్,సంజు నాయక్,తేజ,సాయి తేజ,హరీష్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్‌సెర్చ్

**శంషాబాద్ డిసిపి రాజేష్..**

**సరైన పత్రాలు లేని 31వాహనాలు సీజ్..**

**10 కేజీల గుట్కా,85 గంజాయి చాక్లెట్లు స్వాధీనం..**





**ప్రజావినికిడి,(కొత్తూరు):జులై 04** శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు శంషాబాద్ డిసిపి రాజేష్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన కార్డన్‌సెర్చ్‌లో అడిషనల్ డీసీపీ పూర్ణచంద్రరావు,ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ డిసిపి రాజేష్ హాజరై తనిఖీలను పర్యవేక్షించారు. కొత్తూరు సీఐ నరసింహారావు తో కలిసి పలు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా డిసిపి రాజేష్ మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాల ప్రజలు ఉండడంతో గుట్కాలు, తయారీ,గంజాయి విక్రయించడం,అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కార్డన్ సెర్చ్ లో 10 సిఐలు,20 మంది ఎస్సైలు,100 హెడ్ కానిస్టేబుల్,ఏఎస్ఐలు, హెూంగార్డులు,ఉమెన్ కానిస్టేబుల్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక క్రమశిక్షణ కలిగిన గొప్ప నాయకుడు రోశయ్య..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కీర్తి శేషులు రోశయ్య విగ్రహాన్ని ఆర్యవైశ్య సంఘము అధ్యర్యంలో ఆవిష్కరించారు. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర రాజకీయాల్లో క్రమశిక్షణ తోపాటు పార్టీకి విధేయతగా ఉన్న గొప్ప రాజకీయ వేత్త రోశయ్య అన్నారు. రోశయ్య జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. రోశయ్యను స్ఫూర్తిగా తీసుకొని స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు పట్టణంలో పలు సామజిక సేవలు చేస్తున్నందుకు వారిని అభినందించారుఇందులో బస్వమప్ప,నాగిళ్ళ గోపాల్ గుప్తా, మలిపేద్ది శ్రీనివాస్, గుబ్బ శ్రీను,పెంటయ్య,ఆగిరు అనిల్ కుమార్ గుప్తా, రాము,మురళి మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి కికృతజ్ఞతలు తెలిపిన గౌతమి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** శుక్రవారం రోజు బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని గౌతమినగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో ఓపెన్ జిమ్ అలాగే స్ట్రాం వాటర్ డ్రైన్ మంజూరు అయిన సందర్బంగా డివిజన్ భారస పార్టి అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీదేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్,ఉపాధ్యక్షులు నారాయణరావు,ప్రధాన కార్యదర్శి కిషన్,జాయింట్ సెక్రెటరీ గోపీచంద్,భాస్కర్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీహరిరెడ్డి మరియు ఆంజనేయులు కమిటీసభ్యులు జగన్ మరియు కాలనీవాసులు డి.వి.రామారావు,మారీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పైరసీని అరికట్టిన డీసీపీ కవిత బృందాన్ని అభినందించిన ప్రేమిస్తున్నా చిత్ర యూనిట్..!!



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఎప్పటినుండో సినీ పరిశ్రమను భూతంలో పట్టి పీడిస్తున్నది పైరసీ. ఈ పైరసీని అరికట్టే ప్రయత్నంలో డీసీపీ కవిత అండ్ టీమ్ అనేక సినిమాల పైరసీకి పాల్పడిన నేరస్తుడిని పట్టుకొని సినీ పరిశ్రమకు ఎంతో మేలు చేసారు. ఈ సందర్భంగా ఐబిఎమ్ ప్రొడక్షన్స్ ప్రేమిస్తున్నా చిత్ర బృందం ప్రేత్యేకంగా కలిసి అభినందించారు. భవిషత్తులో కూడా ఇలాంటి పైరసీ సైబర్ నేరస్తుల నుండి సినిమా పరిశ్రమని రక్షించమని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేమిస్తున్నా చిత్ర నిర్మాత పప్పుల కనకదుర్గారావు దర్శకుడు భాను నిర్వాహకులు మర్రి రవికుమార్,హీరో సాత్విక్ వర్మ, హీరోయిన్ ప్రీతి నేహా, ఎడిటర్ శిరీష్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు భాను మాట్లాడుతూ, "పైరసీ మహమ్మారి వలన చిత్ర నిర్మాతలు ఎంతో నష్టపోతున్నారని, కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి, చిత్ర నిర్మాణం పూర్తి చేసుకున్న నిర్మాత సినిమాను విడుదల చేసిన రోజు నుండే పైరసీ మహమ్మరితో ఎంతో నష్టపోతున్నారు. సైబర్ నేరగాళ్లను అరికట్టి చిత్ర పరిశ్రమను రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా డిసిపి కవిత మాట్లాడుతూ,పైరసీ పట్ల ఎప్పటికి అప్పుడు చిత్ర నిర్మాతలు అప్రమత్తమై సైబర్ క్రైమ్ అధికారులకు పిర్యాదు చెయ్యాలని కోరారు.

# కలవరపెడుతున్న ఉద్యోగరంగం!

**జూలై4 ప్రజావినికిడి:**
ఐటి రంగం ఎంతగా ఊరిస్తుందో..అంతగా క్షోభ పెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఐటి ఉద్యోగులకు ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఇటీవలల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల నుంచి తొలగించేస్తున్నారు. స్కిల్ లేకపోవడం కన్నా..ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశ్యంతో తొలగిస్తున్నారు. పేరు ప్రతిష్టలు ఉన్న కంపెనీలే ఇలా చేస్తున్నాయి. జీతం ఎక్కువగా ఉన్న ఉద్యోగులనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిజంగానే ఖర్చు తగ్గించుకునే పద్దతిలో వారిని పిలిచి జీతంలో కోతలు విధించి, వారిని కొనసాగించవచ్చు. కానీ ఆలా జరగడం లేదు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్న తీరు తీవ్రంగా కలవరపెడుతోంది. ఉద్యోగం పోయినా బతకవచ్చన్న ధీమా లేకుండా పోతోంది. దానికి ఏదైనా రంగంలో రాణించే బహుముఖ ప్రావీణ్యం ఉండడం లేదు. పనిచేసుకునే పరిస్థితులు కూడా లేకపోవడం చూస్తున్నాం. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా, ఉపాధి రంగంలో అయినా రాణిస్తారు. విద్యావిధానంలో మార్పుల తోనే ఇది సాధ్యం. కేవలం బట్టీ చదువుల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపిస్తున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మార్కెట్ విస్తరించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా ఓ క్రమద్ధతిలో అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. ఎంతసేపు పెన్షన్లు పంచడం, కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం ఇదే అభివృద్ధి కాదు. ప్రజలు తమకాళ్లమీద తాము నిలబడగలిగేలా వాతావరణం సృష్టించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాల విధానాలు ఉండాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో క్వాంటమ్ గురించి సిఎం చంద్రబాబు మాట్లాడుతున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ స్కిల్ వర్సిటీ అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ దావోస్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఉన్న వనరులతో ఏం చేయవచ్చున్నది ముందుగా తేల్చుకోవాలి. సహజవనరులు ఉన్నాయి. సముద్రతీరం ఉంది. ఇవన్నీ కూడా ఉపాధికి పెద్ద అభివృద్ధి కేంద్రాలు. ఇరు రాష్ట్రాల సిఎంలు పారిశ్రామక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచారు. ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు త్వరగా అందుబాటులోకి రావాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు కాకుండా, ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారుతున్నారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. గంగవరం పోర్టు, పోలవరం ప్రాజెక్ట్, ఫార్మాసిటీల లాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు రోడ్డున పడుతున్నారు. ఇలాంటి ఘోరాలు జరక్కుండా దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పోయారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను కూడా గుర్తించని కంపెనీలు వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. ప్రైవేట్ పరిశ్రమల్లో తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సిగాచీ పరిశ్రమలో జరిగిన దారుణమే ఇందుకు నిదర్శనం. పరిశ్రమలను ప్రోత్సహించి, ఆరోగ్యకర వాతావరణంలో ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు.

ఆయా కంపెనీల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని ప్రభుత్వాలు చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. అలాగు భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. ఉద్యోగ,ఉపాధి రంగాలకు పెద్దపీట వేసినప్పుడే స్వయం సమృద్ధి సాధ్యం కాగలదు.



# విషం చిమ్ముతున్న దేశద్రోహులు

## సోషల్ మీడియా వేదికగా విద్రోహ ప్రచారం

## అలాంటి వాటిని మూసేసేందుకు కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ,**జూలై4 ప్రజావినికిడి:**
ఈ దేశంలో ఉంటూ.. ఈ దేశం తిండి తింటూ.. ఇక్కడ సౌకర్యాలు అనుభవిస్తూ.. పక్క దేశాలకు సపోర్టు చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో సొంత దేశానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధమైంది. కేంద్ర హోం శాఖ కొత్త పాలసీ తేబోతోంది. ఈ పాలసీ గనుక అమలైతే దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి చుక్కలు కనిపించనున్నాయి. ఈ పాలసీలో భాగంగా దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టే వీడియో, ఇతర కంటెంట్‌ను గుర్తించనున్నారు. వాటిని బ్లాక్ చేయనున్నారు. ఆ కంటెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ ఉండే వెబ్ సైట్లపై కూడా చర్యలు ఉండనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలోని అత్యున్నతాధికారులు యాంటీ నేషనల్ పోస్టుల గురించి హోమ్ మినిస్ట్రీకి చెప్పారట. ఈ నేపథ్యంలోనే కేంద్ర కొత్త పాలసీ తేవాలని చూస్తోందని తెలుస్తోంది. దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిని, వ్యతిరేకంగా పని చేసే వారిని గుర్తించడానికి కేంద్రం ఓ టీమ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ టీమ్ దేశ వ్యతిరేక కార్యాకలాపాలపై దృష్టి పెడుతుంది. ఖలిస్తానీ టెర్రరిస్ట్ గురుపత్వంత్ సింగ్ పన్నులాంటి వారి ఖాతాలు కూడా ఇండియాలో బ్యాన్ అవ్వనున్నాయి. ఈ కొత్త పాలసీ కోసం సోషల్ మీడియా కంపెనీలతో పాటు అమెరికా ప్రభుత్వంతో కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.




--------------

# ఆగస్టు 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

## నెలరోజులపాటు జరుగనున్న వర్షాకాల భేటీ

న్యూఢిల్లీ,**జూలై4 ప్రజావినికిడి:**జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఆగస్టు 21 వరకు నెల రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఆగస్టు 15న స్వాతంత్య దిన వేడుకలు ఉన్నందున 13, 14 తేదీల్లో సమావేశాలు ఉండవని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ సమావేశాల్లోనే బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. పహల్గాం ఉగ్రదాడి, ఆ తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో వర్షాకాలపు సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశముంది. గతలో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు రెండు భాగాలుగా జరిగాయి. మొదటి సమావేశం జనవరి 31న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ కొనసాగింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాల రెండవ భాగం మార్చి 10న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిసింది.



# ఈద్గాను వివాదాస్పద నిర్మాణంగా గుర్తించలేం

## శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై హైకోర్టు కీలక నిర్ణయం

ప్రయాగ్‌రాజ్,**జూలై4 ప్రజావినికిడి:**మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై అలహాబాద్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఆ జన్మభూమిలో షాహి ఈద్గా మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు కొట్టివేసింది. ఈ మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ హిందువాదులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం ఈ పిటిషన్‌ను కొట్టేసింది. పూర్తి విచారణకు ముందు మసీదును వివాదాస్పద నిర్మాణంగా ప్రకటించడం తుది తీర్పుపై ప్రభావం చూపిస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే ఈ మసీదు వివాదాస్పద నిర్మాణమంటూ మహేందర్ ప్రతాప్ సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ముస్లింలు రాత పూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో ముస్లిం పక్షానికి భారీ ఊరట లభించినట్లయింది. ప్రస్తుతం ఈ కేసును సింగిల్ జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం విచారిస్తుంది. ఈ కేసులో హిందువుల వైపు నుంచి ప్రస్తుతం 18 పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.

# హిమాచల్‌లో వరదబీభత్సం

## భారీ వర్షాలకు 63మంది మృతి..పలవురు గల్లంతు



సిమ్లా,**జూలై4 ప్రజావినికిడి:**
హిమాచల్‌ప్రదేశ్‌పై జలఖడ్గం విరుచుకుపడింది. గత కొద్ది రోజులుగా ప్రకృతి ప్రకోపం చల్లారడం లేదు. ఓ వైపు కుండపోత వర్షాలు.. ఇంకోవైపు కొండచరియలు విరిగిపడడంతో భారీగా ప్రాణ, ఆస్తి జరిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు భయాందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక డజన్ల కొద్దీ గల్లంతయ్యారు. వారి వివరాలు తెలియడం లేదు. గత కొద్ది రోజులుగా హిమాచల్‌ప్రదేశ్‌లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు కారణంగా మేఘాలు రాష్ట్రాన్ని కమ్ముకున్నాయి. అంతేకాకుండా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఇంకోవైపు భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. పదుల కొద్దీ గల్లంతయ్యారు. మరోవైపు అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. ఇక జూలై 7 వరకు అన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రూ.400 కోట్ల విలువైన ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం తెలిపింది. మండి జిల్లాలో సహాయ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రుతుపవనాలు జూన్ 20న హిమాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసం సృష్టించాయి. తాజా సమాచారం ప్రకారం మండి జిల్లాలో 40 మంది మరణించగా, కాంగ్రాలో 13 మంది, చంబాలో ఆరుగురు, సిమ్లాలో ఐదుగురు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. 14 వంతెనలు కొట్టుకుపోయాయి. 300 పశువులు చనిపోయాయి. ఇక విద్యుత్ సబ్‌స్టేషన్లు దెబ్బతినడంతో వేలాది మంది ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. నీరు, ఆహారం కొరత కూడా ఏర్పడింది.

# దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి

## తొలి ప్రయత్నంగా మహిళా అధ్యక్షురాలు?

## ముందువరసలో నిర్మలా సీతారామన్,వానతీ శ్రీనివాసన్

న్యూఢిల్లీ,**జూలై4 ప్రజావినికిడి:**
సంస్థాగత ఎన్నికల ప్రక్రియను భారతీయ జనతా పార్టీ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తున్న వేళ కొన్ని ఆసక్తికర అంశాలు తెరపైకి వస్తున్నాయి. ప్రధానంగా దక్షిణాదిలో పాగా వేయాలన్న బలమైన కోరికతో ఉంది. ఉత్తరాది పార్టీ అన్న ముద్రను తొలగించుకునే క్రమంలో వేస్తున్న అడుగులు ఇప్పుడు జాతీయ అధ్యక్ష పదవి విషయంలో ఆయరించే ప్రయత్నాలు మొదలయ్యాని తెలుస్తోంది. బిజెసి సాహసాలు చేయడంలోను, ప్రయోగాలు చేయడంలోనూ ముందుంటుంది. దీనితో ఏ పార్టీ పోటీపడలేదు. కాంగ్రెస్‌లో ఇందిర కుటుంబ వారసత్వమే కొనసాగుతుంది. ప్రాంతీయ పార్టీల్లో కూడా వారసత్వ రాజకీయాలే ఉంటాయి. ఈ వాసనలు లేకుండా మనగలుగుతున్న పార్టీ బిజెపి మాత్రమే. ఇందులో చేరిన సామాన్యులు కూడా అసామాన్యులుగా ఎదిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈసారి దక్షిణాది నుంచి పార్టీ అధ్యక్ష పదవిని ఎంచుకునే విషయాన్ని పరిశీలిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. అందులోనూ మహిళలయితే మంచిదనే భావనా ఉంది. దీనికితోడు ఉత్తర, దక్షిణ భారతాలు కలుపుతూ...భాషా పరంగా నైపుణ్యాలు ఉండేవారిని కూడా వెతుకుతున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే నిర్మలా సీతారామన పేరు తాజాగా తెరపైకి వచ్చింది. ఆమె హిందీ, ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడడమే గాకుండా కఠినంగా పరిశ్రమ చేయగలరు. ఇకపోతే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో బిజెపి సారథుల నియామకాలు పూర్తి కావాల్సి ఉంది. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో అధ్యక్షులను ఖరారు చేశారు. ఈ క్రమంలో ఇటీవలే అనేక రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ అధ్యక్షుల ఎంపిక సాగింది. తెలంగాణకు రామచంద్రరావు, ఎపికి మాధవ్‌లు
ఎంపికయ్యారు. వీరిద్దరూ పార్టీకి అంకితమై పనిచేస్తున్నవారే. ఇక్కడ కులాల కన్నా పార్టీకి అంకితమై ఉన్నవారినే గుర్తించారు. ఇలా అధ్యక్షుల ఎంపిక పూర్తయిన తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని దక్షిణాదికి మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఎందుకంటే దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి ఇలా చేయడంలో ఆశ్యర్యం లేదు. గతంలో వెంకయ్యనాయుడు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. తరవాత ఉపరాష్ట్రపతి కూడా అయ్యారు. జాతీయ అధ్యక్ష పదవి రేసులో పరధానంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిద్దరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనించాలి. అలాగే పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కూడా దక్షిణాది నుంచి మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేందుకు ఆలోచనలు చేస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్థికమంత్రిగా విమర్శలు వచ్చినా ఆమె దీటుగా జవాబిస్తున్నారు. ఓ రకంగా ఆమె మంచి వక్త కావడం కూడా కలసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా స్థానంలో ఆమె ఎంపిక సరైనదేనని అంటున్నారు. ఇకపోతే భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్1993 నుంచి భాజపాలో కొనసాగుతున్నారు. ఆమె 2021 ఎన్నికల్లో.. నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్‌ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆమె కూడా ఈరేసులో ఉన్నారు. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇక్కడ పాగా వేసేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. అన్నామలైని తప్పించాలన్న డిమాండ్‌ను కూడా అంగీకరించింది. స్టాలిన్ ప్రభుత్వాన్ని సాగనంపే క్రమంలో ఈ ప్రయత్నాలు ఫలించవచ్చని అంటున్నారు. ఒకవేళ ఇదే జరిగితే ఇతర పార్టీలకు ఇది ఓ చెంపపెట్టు కాగలదు. అలాగే బిజెపి చేస్తున్న కసరత్తు కూడా ప్రజల్లో ప్రభావం చూపగలదని భావిస్తున్నారు.



# గిల్ దెబ్బకు దిగ్గజాల రికార్డులు గల్లంతు




భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఆండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా ఆడింది. టెస్ట్ రెండో రోజున కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ డబుల్ సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో గిల్ ఇప్పటివరకు తన టెస్ట్ కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన అతను 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సర్లతో 269 పరుగులు చేసి, తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 587 పరుగుల భారీ స్కోరు సాధించడంలో సహాయపడ్డాడు. ఈ చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో, గిల్ తన పేరు మీద అనేక పెద్ద రికార్డులను క్రియేట్ చేశాడు. శుభ్‌మన్ గిల్ తన మొదటి రోజు స్కోరు 114 పరుగులకు మొదలు పెట్టి.. రవీంద్ర జడేజాతో కలిసి 203 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. తర్వాత వాషింగ్టన్ సుందర్‌తో కలిసి 144 పరుగులు జోడించాడు. ఆల్ రౌండర్ బ్యాట్స్‌మెన్ ఇద్దరూ కెప్టెన్ గిల్‌కు సపోర్టుగా నిలిచారు. రవీంద్ర జడేజా సెంచరీ మిస్ అయితే వాషింగ్టన్ తన అర్ధ సెంచరీని మిస్ చేసుకున్నాడు. జడేజా 89 పరుగులు చేయగా, సుందర్ 42 పరుగులు అందించాడు. ఈ రికార్డ్ బ్యాటింగ్ కారణంగా, గిల్ మొత్తం 12 రికార్డులను తన పేరిట నమోదు చేసుకున్నాడు. 1. టెస్టుల్లో భారత కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరు: 2019 లో పూణేలో దక్షిణాఫ్రికాపై 254 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ రికార్డ బ్రేక్ చేశాడు. 2. ఇంగ్లాండ్‌లో భారత బ్యాట్స్‌మన్ చేసిన అత్యధిక టెస్ట్ స్కోరు: 1979లో ది ఓవల్‌లో సునీల్ గవాస్కర్ చేసిన 221 పరుగుల రికార్డును శుభ్‌మాన్ గిల్ రికార్డ్ బ్రేక్ చేశాడు. 3. విదేశీ గడ్డపై 250ం పరుగులు చేసిన మూడవ భారతీయ బ్యాట్స్‌మన్: వీరేంద్ర సెహ్వాగ్ (309, ముల్తాన్ , 254, లాహోర్) రాహుల్ ద్రవిడ్ (270, రావల్పిండి) తర్వాత ఈ ఘనత సాధించిన మూడవ భారతీయ బ్యాట్స్‌మన్‌గా గిల్ నిలిచాడు. 4. విదేశాల్లో టెస్ట్ డబుల్ సెంచరీ చేసిన రెండవ భారత కెప్టెన్: విరాట్ కోహ్లీ 2016లో నార్త్ సౌండ్‌లో వెస్టిండీస్‌పై 200 పరుగులు చేశాడు. 5. టెస్టలలో డబుల్ సెంచరీ చేసిన ఆరో భారత కెప్టెన్: మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ, సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ (7 సార్లు) తర్వాత డబుల్ సెంచరీ చేసిన ఆరో భారత కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. 6. టెస్టుల్లో డబుల్ సెంచరీ చేసిన రెండవ అతి పిన్న వయస్కుడైన భారత కెప్టెన్: గిల్ 25ఏళ్ల 298 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు. దీనికంటే ముందు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 23ఏళ్లు 239 రోజుల వయసులో డబుల్ సెంచరీ చేశాడు. 7. ఇంగ్లాండ్‌లో టెస్టుల్లో 250ం పరుగులు చేసిన మూడవ విదేశీ కెప్టెన్: ఇంగ్లాండ్‌లో టెస్ట్ మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌లో 250 కంటే ఎక్కువ పరుగులు చేసిన మూడవ విదేశీ కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. ఈ ఘనతను ఆస్ట్రేలియాకు చెందిన బాబ్ సింప్సన్ (311 పరుగులు, 1964) దక్షిణాఫ్రికాకు చెందిన గ్రాహం స్మిత్ (277, 259 పరుగులు, 2003) చేశాడు. 8. ఇంగ్లాండ్‌పై వరుసగా మూడు టెస్టుల్లో సెంచరీలు సాధించిన నాల్గవ భారతీయుడు: మొహమ్మద్ అజారుద్దీన్, దిలీప్ వెంగ్‌సర్కార్, రాహుల్ ద్రవిడ్ (రెండుసార్లు) తర్వాత ఈ ఘనత సాధించిన నాల్గవ భారతీయ బ్యాట్స్‌మన్ గిల్. 9. ఇంగ్లాండ్‌పై వరుసగా టెస్ట్ సెంచరీలు సాధించిన మూడవ భారత కెప్టెన్: విజయ్ హజారే , మహ్మద్ అజారుద్దీన్ తర్వాత ఈ ఘనత సాధించిన మూడవ భారత కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. 10. కెప్టెన్‌గా మొదటి టెస్ట్‌లో సెంచరీ, రెండవ టెస్ట్‌లో డబుల్ సెంచరీ చేసిన రెండవ భారతీయుడు: తన కెప్టెన్సీ కెరీర్‌లోని మొదటి రెండు టెస్టలలో సెంచరీ, డబుల్ సెంచరీ సాధించిన సునీల్ గవాస్కర్ తర్వాత గిల్ ఈ ఘనతను సాధించాడు. 11. శ్రీలంకకు చెందిన తిలకరత్నే దిల్షాన్ 2011లో లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌పై 193 పరుగులు చేశాడు. ఇది ఒక ఆసియా కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరు. 12. శుభ్‌మాన్ గిల్ ఇప్పుడు దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు 2004లో సిడ్నీలో ఆస్ట్రేలియాపై అజేయంగా 241 పరుగులు చేసిన సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది.

# కెప్టెన్సీ చేసే అవకాశం ఇప్పుడు లేదు

## • భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా



టెస్ట్ క్రికెట్‌లో భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత జడేజా పేరు కెప్టెన్సీ, వైస్-కెప్టెన్సీ రేసులో పెద్దగా వినిపించలేదు. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు దక్కాయి. జడేజా కూడా తనకు టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలు చెపట్టే అవకాశాలు లేవని అంగీకరించాడు. దాంతో సీనియర్ ఆటగాడిగా జట్టులో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో జడేజా అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 137 బంతుల్లో 89 పరుగులు చేసి తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి 6వ వికెట్‌కు 203 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు భారీ స్కోర్ చేసింది.రెండో రోజు ఆట అనంతరం జడేజా మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా టీమిండియా కెప్టెన్సీ చేయాలనే కోరిక ఉందా అని విలేకరులు ప్రశ్నించగా.. 'ఆ అవకాశం ఇప్పుడు లేదు'అని జడేజా నవ్వుతూ బదులిచ్చాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌పై జడేజా ప్రశంసల జల్లు కురిపించాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. శుభ్‌మన్ గిల్ ఆత్మవిశ్వాసం అద్భుతం. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అతను అసలు కెప్టెన్‌గా కనిపించలేదు. అదనపు బాధ్యతలను సమర్థవంతంగా మోస్తున్నాడు. ఈ రోజు దురదృష్టవశాత్తు ఔటయ్యాడు తప్పా.. ఈ ఇన్నింగ్స్‌లో అతను ఔట్ అవుతాడని నాకు అనిపించలేదు. చాలా బాగా ఆడాడు. మేము బ్యాటింగ్ చేసేటప్పుడు భాగస్వామ్యాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేదానిపై చర్చించుకున్నాం.'అని జడేజా చెప్పుకొచ్చాడు.గిల్‌తో కలిసి జడేజా 203 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ భారీ స్కోరు వైపు దూసుకెళ్లింది. అయితే, జోష్ టంగ్ వేసిన షార్ట్-పిచ్ బంతిని పుల్ చేయబోయి జడేజా ఔటయ్యాడు. ఆ తర్వాత గిల్ (269) వాషింగ్టన్ సుందర్ (42)తో కలిసి 144 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారత్ 587 పరుగులు చేసింది.అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 3 వికెట్లకు 77 పరుగులు చేసింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ ఓ వికెట్ పడగొట్టాడు. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్.. తమ బజ్‌బాల్ గేమ్‌ను పక్కన పెట్టి జిడ్డు బ్యాటింగ్‌తో అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ ఆడింది. బెన్ డకెట్ (0), ఆలీ పోప్ (0), జాక్ క్రాలీ (19) విఫలమవ్వగా.. హ్యారీ బ్రూక్(30 బ్యాటింగ్), జోరూట్(18 బ్యాటింగ్) ఆచితూచి ఆడి ఇంగ్లండ్‌ను ఆదుకున్నారు.మూడో రోజు ప్రణాళిక గురించి జడేజా మాట్లాడుతూ, "మేము ఎక్కువగా ఆలోచించడం లేదు. మూడో రోజు ఆటలో లంచ్ బ్రేక్ సమయానికి 2-3 వికెట్లు తీయాలి. అలా చేస్తే, మేము కచ్చితంగా ఆటలో ముందుంటాము. పెద్ద భాగస్వామ్యాలు నమోదైనా.. ఆటను తేలికగా తీసుకోము. ఈ రోజు ఉత్సాహంగా ఆడాము. అదే జోరును కొనసాగించే ప్రయత్నం చేస్తాం. అనుకూల ఫలితం వస్తుందని ఆశిస్తున్నాం.'అని జడేజా చెప్పుకొచ్చాడు.

# చరిత్ర సృష్టించిన జెమీ స్మిత్

ఇంగ్లండ్ వికెట్ కీపర్ జెమీ స్మిత్ చరిత్ర సృష్టించాడు. 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టుపై సెంచరీ సాధించిన ఇంగ్లండ్ వికెట్ కీపర్‌గా నిలిచాడు. ఐదు టెస్టల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జెమీ స్మిత్ సెంచరీ సాధించాడు. వన్డే తరహా బ్యాటింగ్‌తో చెలరేగిన జెమీ స్మిత్.. మూడో రోజు ఆటలో లంచ్ సెషన్‌కు ముందు జడేజా ఓవర్‌లో రెండు బౌండరీలు బాది 80 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఈ శతకంతో జెమీ స్మిత్ పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. 14 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత్‌పై టెస్ట్ సెంచరీ బాదిన ఇంగ్లండ్ వికెట్ కీపర్ జెమీ స్మిత్ నిలిచాడు. 2011లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో వికెట్ కీపర్ మ్యాట్ ప్రియర్(103 నాటౌట్) చివరిసారిగా భారత్‌పై శతకం సాధించాడు. ఇప్పటి వరకు భారత్‌పై నలుగురు ఇంగ్లండ్ వికెట్ కీపర్లు మాత్రమే టెస్ట్ సెంచరీలు నమోదు చేశారు. 1952లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ వికెట్ కీపర్‌గా గాడ్‌ఫ్రె ఇవాన్స్(104) భారత్‌పై శతకం సాధించగా.. 1996లో లార్డ్స్‌లోనే జాక్ రస్సెల్(124) సెంచరీ సాధించాడు.ఇంగ్లండ్ తరపున టెస్ట్‌ల్లో అత్యంత వేగంగా సెంచరీ బాదిన నాలుగో బ్యాటర్‌గా జెమీస్మిత్ నిలిచాడు. ఈ క్రమంలో అతను హ్యారీ బ్రూక్ రికార్డ్‌ను సమం చేశాడు. ఈ జాబితాలో గిల్బర్ట్ జెస్సాప్ అగ్రస్థానంలో ఉన్నాడు. 1902లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో అతను 76 బంతుల్లో సెంచరీ సాధించాడు. 2002లో న్యూజిలాండ్‌పై జానీ బెయిర్ స్టో 77 బంతుల్లో, 2022లో పాకిస్థాన్‌పై హ్యారీ బ్రూక్ 80 బంతుల్లో సెంచరీ సాధించారు. 2015లో న్యూజిలాండ్‌పై బెన్ స్టోక్స్ 85 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు. 77/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో జోరూట్(22), బెన్ స్టోక్స్(0) వరుస బంతుల్లో పెవిలియన్ చేరారు. ఈ ఆరంభాన్ని భారత బౌలర్లు అందిపుచ్చుకోలేకపోయారు. ముఖ్యంగా ప్రసిధ్ కృష్ణ పేలవ బౌలింగ్‌తో టీమిండియాకు నష్టం చేశాడు. క్రీజులో సెట్ అయిన హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్.. దూకుడుగా బ్యాటింగ్ చేశారు. భారత బౌలర్లను చెడుగుడు ఆడారు. దాంతో ఇంగ్లండ్ 249/5 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. తొలి సెషన్‌లో ఇంగ్లండ్ 27 ఓవర్లలో 172 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోర్ చేసింది.








# భారత్- బంగ్లాదేశ్ సిరీస్‌పై రాని స్పష్టత

టీమ్‌ఇండియా సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అభిమానులకు బ్యాడ్ న్యూస్! భారత క్రికెట్ జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్‌లో ప్రత్యర్థి బంగ్లాతో టీమ్‌ఇండియా మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే ఈ పర్యటన రద్దయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ టూర్‌కు సంబంధించి భారత ప్రభుత్వం నుంచి బీసీసీఐ ఇంకా అనుమతి రాలేదని తెలిసింది.ఆగస్టు 17న ఈ పర్యటనలో వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. అయితే బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ద్వైపాక్షిక సంబధాల నేపథ్యంలో టీమ్‌ఇండియాను అక్కడకు పంపడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలుస్తోంది. బంగ్లాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉండడంతో ఆటగాళ్ల భద్రత విషయంలో అస్సలు రాజీ పడేదే లేదని భారత ప్రభుత్వం భావిస్తోందట. ఈ కారణంగానే ఈ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. మరోవైపు, భారత ప్రభుత్వం అనుమతి లేకుండా టీమ్‌ఇండియా ప్లేయర్లను బంగ్లాదేశ్ పంపడం కుదరదని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది.ఈ పర్యటనపై రీసెంట్‌గా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మాట్లాడింది. భారత్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు తాము సిద్ధమని తెలిపింది. అయితే వచ్చే నెలలో ఈ సిరీస్ జరగకపోతే, నెక్ట్ విండోలోనైనా షెడ్యూల్ చేసి మరోసారి అవకాశం కల్పించాలని కోరుతోంది. అయితే దీనిపై త్వరలోనే బీసీసీఐ- బీసీబీ సంయుక్తంగా ఓ ప్రకటన చేసే ఛాన్స్ ఉంది. సిరీస్‌ను వాయిదా వేస్తారా లేదా పూర్తిగా రద్దు చేస్తారా అనేది అప్పుడే క్లారిటీ రానుంది.ఇక బంగ్లాకు భారత ఆటగాళ్లను పంపడంలో ఇబ్బంది ఉంటే తటస్థ వేదికల్లోనైనా మ్యాచ్‌లు నిర్వహిస్తే బాగుంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆప్షన్‌కు కూడా పరిశీలించాలని క్రికెట్ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. కాగా, ఐసీసీ టోర్నీల్లో ప్రస్తుతం భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇలాగే పోటీ పడుతున్నాయి. అయితే టీ20, టెస్టులకు ఇప్పటికే వీడ్కోలు పలికిన రోహిత్, విరాట్ కేవలం వన్డేల్లో కొసాగుతున్నారు. ఈ క్రమంలో రోహిత్, విరాట్ బంగ్లా పర్యటనకు వెళ్లే అవకాశం ఉండేది. ఈ టూర్‌లో వన్డే సిరీస్‌లో రో-కో ఆడతారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కానీ, ఇప్పుడు ఏకంగా పర్యటనే రద్దయ్యే అవకాశం ఉండడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు!




# బౌలింగ్‌తోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్న ఇషాన్ కిషన్

భారత వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరపున దుమ్మురేపుతున్నాడు. కేవలం తన బ్యాటింగ్‌తోనే కాదు, అప్పుడప్పుడు బౌలింగ్‌తోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇటీవల సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాన్, భారత దిగ్గజ స్పిన్ బౌలర్ హర్భజన్ సింగ్, దివంగత ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ షేన్ వార్న్ బౌలింగ్ యాక్షన్‌లను అనుకరించి బౌలింగ్ చేశాడు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇషాన్ కిషన్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడాడు. ఈ రెండింటిలోనూ అద్భుతంగా ఆడాడు. యార్క్‌షైర్‌పై 87 పరుగులు చేసి మెరిసిన ఇషాన్ సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో 77 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీ తృటిలో మిస్ అయినా జట్టుకు కీలక పరుగులు అందించాడు. ఈ ప్రదర్శనలు టీమిండియాలో అతని స్థానాన్ని మరింత పటిష్టం చేస్తాయని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా పేరున్న ఇషాన్ కిషన్ బౌలింగ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇది 2014లో ఎంఎస్ ధోనీ న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టులో కొద్దిసేపు వికెట్ కీపింగ్ నుండి తప్పుకొని బౌలింగ్ చేసిన సందర్భాన్ని గుర్తు చేసింది. సోమర్‌సెట్‌తో జరిగిన వర్షం అంతరాయం కలిగించిన డ్రా మ్యాచ్‌లో ఇషాన్ తనలోని మరో కోణాన్ని చూపించాడు. అతనికి బౌలింగ్ చేసే అవకాశం వచ్చింది. ఇషాన్ ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. తన ఓవర్‌లో ఆఫ్-స్పిన్, లెగ్-స్పిన్ రెండింటినీ ప్రయత్నించాడు. చివరికి రౌండ్ ది వికెట్‌కు కూడా మారాడు. ఓవర్‌ను హర్భజన్ సింగ్ బౌలింగ్ యాక్షన్‌ను ఇమిటేట్ చేస్తూ ప్రారంభించాడు. ఆ తర్వాత లెగ్-స్పిన్నర్ వేసేటప్పుడు దివంగత క్రికెటర్ షేన్ వార్న్ యాక్షన్‌ను అనుకరించాడు. ఇందుకు క్లిప్‌ను అధికారిక కౌంటీ ఛాంపియన్‌షిప్ సోషల్ మీడియా హ్యాండిల్ షేర్ చేసింది. ఇషాన్ ఈ ఓవర్‌లో కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చి తన బౌలింగ్ టాలెంట్ కూడా చూపించాడు. ఇషాన్ కిషన్ చివరిసారిగా జూలై 2023లో వెస్టిండీస్ పర్యటనలో భారత్ తరపున టెస్ట్ మ్యాచ్ ఆడాడు. 2025 ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన ఇషాన్ 14 మ్యాచ్‌లలో 354 పరుగులు సాధించాడు.



# మహేశ్ సినిమా కోసం ఎదురుచూస్తున్న

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా సూపర్‌స్టార్ మహేశ్ బాబు అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. తాను ఈ ఏడాది ఒక భారతీయ చిత్రంలో నటిస్తున్నట్లు ప్రియాంక చెప్పడంతో, మహేశ్ బాబుతో దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' గురించేనని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా ఓ కీలకపాత్రను పోషిస్తున్నారు.వివాహం తర్వాత హాలీవుడ్‌లో స్థిరపడిన ప్రియాంక చోప్రా, ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తాను ఇండియాను, ఇక్కడి సినిమాలను చాలా మిస్ అవుతున్నట్లు తెలిపారు. "ఈ సంవత్సరం నేను ఓ భారతీయ చిత్రంలో నటిస్తున్నాను. ఆ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. భారతీయ ప్రేక్షకులు నాపై చూపించే ప్రేమ ఎంతో విలువైనది" అని ఆమె పేర్కొన్నారు.ప్రస్తుతం 'ఎస్ఎస్ఎంబీ29' షూటింగ్ దశలో ఉంది. అటవీ నేపథ్యంలో సాగే ఈ అడ్వెంచర్ థ్రిల్లర్‌ను రాజమౌళి భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరికొత్త లుక్‌తో, మునుపెన్నడూ చూడని పాత్రలో అలరించనున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇక ఇదే ఇంటర్వ్యూలో, తనకు ఊహ తెలిశాక థియేటర్‌లో చూసిన మొదటి సినిమా మణిరత్నం 'బొంబాయి' అని, ఆ అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ప్రియాంక గుర్తుచేసుకున్నారు.

# ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి విషమం.. ఆదుకునేందుకు ముందుకొచ్చిన ప్రభాస్!







సినీ నటుడు ఫిష్ వెంకట్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వేళ, ఆయనకు అండగా నిలిచేందుకు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ముందుకొచ్చారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకట్ ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రభాస్ బృందం హామీ ఇచ్చింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులు కాస్త ఊరట చెందారు.కొంతకాలంగా ఫిష్ వెంకట్ ఆరోగ్యం క్షీణించడంతో, ఆయనను బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆయన రెండు కిడ్నీలు విఫలమైనట్లు, గత నాలుగేళ్లుగా డయాలసిస్‌పైనే జీవిస్తున్నట్లు ఆయన కుమార్తె స్రవంతి కన్నీటిపర్యంతమయ్యారు. ప్రస్తుతం వెంకట్ పరిస్థితి విషమంగా ఉందని, వెంటనే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారని ఆమె తెలిపారు. ఇందుకు సుమారు రూ. 50 లక్షలు ఖర్చవుతుందని, దాతలు ఎవరైనా ఆదుకోవాలని ఆమె మీడియా ద్వారా వేడుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న హీరో ప్రభాస్ బృందం వెంటనే స్పందించింది. ప్రభాస్ అసిస్టెంట్ తమకు ఫోన్ చేశారని, "కిడ్నీ ఇచ్చే దాతను సిద్ధం చేసుకోండి, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు మొత్తం మేం చూసుకుంటాం" అని హామీ ఇచ్చారని స్రవంతి మీడియాకు వెల్లడించారు. ప్రభాస్ చూపిన ఉదారతకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం తమ కుటుంబం కిడ్నీ దాత కోసం అన్వేషిస్తోందని స్రవంతి చెప్పారు. "నాన్న బ్లడ్ గ్రూప్‌తో నా రక్తం గ్రూప్ మ్యాచ్ కాలేదు. నాన్న తమ్ముడి గ్రూప్ మ్యాచ్ అయినా, ఆయనకు ఆరోగ్య సమస్యలు ఉండటంతో వైద్యులు వద్దన్నారు. దీంతో దాతల కోసం పలు సంస్థలను సంప్రదిస్తున్నాం" అని ఆమె వివరించారు. ఆది, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది, డీజే టిల్లులి వంటి అనేక చిత్రాల్లో ఫిష్ వెంకట్ తన నటనతో ప్రేక్షకులను మెప్పించిన విషయం తెలిసిందే.

# "666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్" చిత్రం నుండి డాలీ ధనుంజయ్ లుక్ విడుదల..!!



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
సప్త సాగరాలు దాటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు హేమంత్ రావు,తాజాగా "666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్" అనే టైటిల్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నారు.ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ నటిస్తుండగా..కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.ఇటీవల ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది,శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుండి డాలీ ధనుంజయ్ న్యూ లుక్ ను విడుదల చేసారు చిత్ర యూనిట్. డిఫరెంట్ గా మ్యాన్ లీ లుక్ లో ఉన్న ధనుంజయ్ లుక్ కు మంచి రెస్పాన్స్ లభిస్తోంది.పుష్ప 1,2 చిత్రాలతో పాపులర్ అయిన డాలీ ధనుంజర్ 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ చిత్రంలో డిఫరెంట్ రోల్ లో నటించారు.విజే ఫిలిమ్స్ బ్యానర్ పై డాక్టర్ వైశాక్ జే. గౌడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.జైలర్ 2, పెద్ది చిత్రాల్లో నటిస్తోన్న శివరాజ్ కుమార్ ఈ సినిమాలో మరో విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు. చరణ్ రాజ్ సంగీతం అందిస్తోన్న ఈ సినిమాకు అద్వైత గురుమూర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విశ్వాస్ కశ్యప్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. ఎమోషన్స్ తో కూడిన యాక్షన్ థ్రిల్లర్ "666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్" చిత్రం కన్నడ తో పాటు తెలుగులో ఒకేసారి విడుదల కాబోతోంది.

# యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న 'హరిహర వీరమల్లు'.. 24 గంటల్లోనే ఆల్ టైమ్ రికార్డు!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం విడుదలకు ముందే సంచలనాలు సృష్టిస్తోంది. ఈ నెల 24న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో గురువారం విడుదల చేసిన ఈ చిత్ర ట్రైలర్, యూట్యూబ్‌లో సరికొత్త రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 24 గంటల్లోనే ఈ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి అసాధారణ స్పందన లభించింది.ఒక్క తెలుగు వెర్షన్ ట్రైలరే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, టాలీవుడ్‌లో ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఇక అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్‌కు 24 గంటల్లోనే 61.7 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టినట్లు చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఇది కేవలం ఒక రికార్డు మాత్రమే కాదని, భవిష్యత్తులో రాబోయే సినిమాలకు ఒక హెచ్చరిక అని కూడా చిత్రబృందం పేర్కొంది.చారిత్రక కథాంశంతో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పిస్తున్నారు. మొదట ఈ చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహించగా, కొన్ని కారణాల వల్ల ఆయన తప్పుకోవడంతో మిగిలిన భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేశారు.




# అక్కడ గెలిచిన మానుషి ఇక్కడ ఓటమి





ఇండియన్ ముద్దుగుమ్మలు అంతా కోరుకునే అందాల తార కిరీటంను హర్యానా రాష్ట్రంకు చెందిన మానుషి చిల్లర్ 2017లో దక్కించుకుంది. ఫెమినా మిస్ ఇండియా 2017 పోటీల్లో హర్యానా రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన మానుషి చిల్లర్ అదే ఏడాది మిస్ ఇండియా వరల్డ్ 2017 టైటిల్‌ను గెలుచుకుంది. ఇండియాకు 17 ఏళ్ల తర్వాత మిస్ వరల్డ్ కిరీటాన్ని అందించిన ముద్దుగుమ్మగా మానుషి చిల్లర్ నిలిచింది. ఈ అరుదైన గౌరవం, అందాల కిరీటం దక్కించుకున్న ఆరవ భారతీయురాలుగా మానుషి చరిత్రలో నిలిచింది. సాధారణంగా అందాల పోటీల్లో విజయం సాధించిన వారు ఎక్కువగా సినిమాల్లో అడుగు పెడుతూ ఉంటారు, చాలా మంది అదే విధంగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టారు.' మానుషి సైతం బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. అందాల కిరీటం వచ్చిన తర్వాత కొంత గ్యాప్ తీసుకుని మానుషి చిల్లర్ సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇవ్వడం జరిగింది. 2022లో సామ్రాట్ పృథ్వీరాజ్ అనే పౌరాణిక సినిమాలో మానుషి నటించింది. తక్కువ సమయంలోనే మానుషికి హీరోయిన్‌గా మంచి గుర్తింపు లభించింది. మానుషి హీరోయిన్‌గా మొదటి ప్రయత్నం విఫలం అయింది. మానుషి చిల్లర్ మొదటి సినిమా అట్టర్ ఫ్లాప్ కావడంతో మళ్లీ ఆఫర్లు వచ్చేనా అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ మానుషి చిల్లర్‌కి అదృష్టం కలిసి వచ్చింది. ఆ వెంటనే ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ అనే సినిమాలో నటించింది. ఆ సినిమా సైతం ఈమెకు ఆశించిన స్థాయిలో హిట్ తెచ్చి పెట్టలేదు.



# బ్యాంక్ స్కామ్ కేసు.. ఈడీ విచారణ ఎదుర్కొన్న నిర్మాత అల్లు అరవింద్

తెలుగు సినీ పరిశ్రమలో సంచలనం రేగింది. ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విచారించారు. హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థకు సంబంధించిన రూ.101 కోట్ల బ్యాంక్ రుణ మోసం కేసులో ఆయనను సుమారు మూడు గంటల పాటు ప్రశ్నించి, వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఈ పరిణామం టాలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే, రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రానిక్స్ సంస్థలు 2017-19 మధ్యకాలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.101 కోట్ల రుణం తీసుకుని ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రుణ నిధులను సంస్థ యజమానులు సొంత ప్రయోజనాలకు, అక్రమ నగదు బదిలీకి వాడారని ఈడీ గుర్తించింది. మొదట సీబీఐ కేసు నమోదు చేయగా, ఆ తర్వాత మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది.ఈ దర్యాప్తులో భాగంగా రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థతో అల్లు అరవింద్‌కు చెందిన సంస్థలకు మధ్య కొన్ని అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ లావాదేవీలపై స్పష్టత కోరుతూ అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి హాజరైన అల్లు అరవింద్‌ను అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రధానంగా బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.విచారణ ఇంకా పూర్తికానందున, వచ్చే వారం మరోసారి తమ ఎదుట హాజరుకావాలని ఈడీ అధికారులు ఆయనకు సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రామకృష్ణ గ్రూప్ యజమానులు వి. రాఘవేంద్ర, వి. రవి కుమార్‌లతో అల్లు అరవింద్‌కు ఉన్న సంబంధాలపై కూడా ఈడీ ఆరా తీస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613